

19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,24 నవంబర్ 2025

8 పేజీలు


## రాజకీయాలకు అతీతంగా

# సేవ చేయడమే లక్ష్యం

- ఘనంగా కేంద్ర మంత్రి క్యాంపు కార్యాలయం ప్రారంభం
- శ్రీనివాస వర్మ మరో 20 ఏళ్లు ఎంపీగా సేవలు అందించాలి : మంత్రి 'నిమ్మల'







**భీమవరం,మేజర్న్యూస్ :** రాజకీయాలకతీతంగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే లక్ష్యంగా భీమవరంలో నూతనంగా ఆధునిక సదుపాయాలతో నిర్మించిన తన క్యాంపు కార్యాలయం పనిచేస్తుందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. భీమవరంలోని నరసయ్య అగ్రహారంలో నూతనంగా నిర్మించిన కేంద్రసహాయమంత్రిక్యాంపు కార్యాలయాన్ని ఆదివారం రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, భీమవరం ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు,డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరు రఘురామ కృష్ణంరాజు, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్,ఎమ్మెల్యే పితానిసత్యనారాయణ, ముఖ్య మంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పాందువ్వ శ్రీను తదితరులు కలిసి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ గోపి మూర్తి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు


- తరువాయి 2లో..

## అభివృద్ధి - సంక్షేమాన్ని

# గడప గడపకు తీసుకువెళ్లండి

- టిడిపికి చెక్కు చెదరని కంచుకోట యలమంచిలి
- వేలాదిమంది పార్టీ శ్రేణులతో మోటార్ సైకిల్ ర్యాలీ చేసిన 'మంత్రి నిమ్మల'





**యలమంచిలి,మేజర్న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి యలమంచిలి మండలం చెక్కు చెదరని కంచుకోటని పార్టీ శ్రేణులంతా పార్టీ కోసం కష్టపడి పని చేస్తుంటారని,తాను మూడుసార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలుపొందానంటే యలమంచిలి కీలకమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఇదే తరుణంలో కూటమి ప్రభుత్వ 16 నెలల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని గడపగడపకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత పార్టీశ్రేణులు పైనే ఉందన్నారు. మండల కేంద్రమైన యలమంచిలి గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల కమిటీ,అనుబంధ విభాగాల కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ సభలో ఆదివారంఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మామిడి శెట్టి పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్ ఇతరకార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి అభినందించారు.ముందుగా మేడపాడు గ్రామ సెంటర్ నుంచి వేలాదిమంది పార్టీ శ్రేణులతో కలిసి మంత్రి రామానాయుడు భారీ మోటార్ సైకిల్ ర్యాలీగాసభా ప్రాంగణంకు చేరుకున్నారు. అక్కడ మంత్రికి ఘన స్వాగతం పలికారు.గజమాలవేసి పూల వర్షం కురిపిస్తూ మహిళలు హారతులు పట్టినుదుటి కుంకుమ దిద్దారు.ఈసందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేలా విశ్రాంతి లేకుండా అభివృద్ధి,సంక్షేమం దిశగా పనిచేస్తున్నానని, ప్రజలు కూడా మంచి చేసేపార్టీని,నాయకులను ఆశీర్వదించాలన్నారు.నాడు ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని

- తరువాయి 2లో..

## నేడు జరిగే డిప్యూటీ సిఎం పర్యటనకు

# పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- ఐ.ఎస్.జగన్నాధపురంలో అధికారులతో పరిశీలించిన జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పి





**ద్వారకతిరుమల,మేజర్న్యూస్:** ఈనెల 24 తేదీ సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చెయ్యాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఐ.ఎస్. జగన్నాధపురం ఆదివారం అధికారులతో కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి,జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ సంయుక్తంగా పరిశీలించారు.ఈసందర్భంగా జిల్లాకలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఈనెల 24వ తేదీన కొయ్యలగూడెం మండలం రాజవరం, ద్వారకాతిరుమల మండలం ఐ.ఎస్. జగన్నాధపురంలలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు. ఉపముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో ఏటువంటి

- తరువాయి 2లో..



## శ్రీ సత్యసాయి బాబా పాటల

# సీడి విడుదల

**జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్ :** శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రముఖ నిర్మాత కరాటం రాంబాబు నిర్మాతగా ఇళయరాజా సంగీత దర్శకత్వంలో దేశంలోని ప్రముఖ గాయనీ,గాయకులుపాడిన శ్రీసత్య సాయిబాబా సినిమా పాటలను పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో

- తరువాయి 2లో..

## వచ్చే విద్యా సంవత్సరం నాటికి

# జడ్పీ హైస్కూల్లో నూతన లేబరేటరీలు

- శాసనసభ ఉపసభాపతి 'రఘురామ',జిల్లా కలెక్టర్ నగారాణి





**ఉండి,మేజర్న్యూస్:** 107 సంవత్సరములు చరిత్ర కలిగిన ఉండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరంనాటికి నూతన లేబరేటరీలు ప్రారంభోత్సవానికి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు వాటిని వెంటనే సిద్ధంచేయాలని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రామకృష్ణంరాజు అన్నారు. ఆదివారం సాయంత్రం ఉండి జిల్లా పరిషత్ హై స్కూల్లో సుమారు రూ.80 లక్షల రూపాయలు పీఎంఎస్ నిధులతో ఫిజిక్స్ కెమిస్ట్రీ లేబరేటరీతో సహా మూడు రూముల నిర్మాణానికి.జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణితో కలసి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

- తరువాయి 2లో..

# సి.ఆర్. రెడ్డి పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా ఎన్‌సిసి డే వేడుకలు







**ఏలూరు,మేజర్ న్యూస్:** సర్ సి.ఆర్. రెడ్డి పబ్లిక్ స్కూల్‌లో ఎన్‌సిసి డేను ఉత్సాహంతో ఐక్యతా భావంతో కేడెట్లు జరుపుకున్నారు.2 కిమీ యూనిటీ రన్‌లో పాల్గొని జాతీయ సమైక్యత సందేశాన్ని శక్తివంతంగా ప్రజలకు అందించారు.ప్రిన్సిపాల్ పి.సాయి కుమారి శంకర్ ,ఏఎన్ఓ ఆనంతహవాల్దార్ కాశీ రావు ,హవాల్దార్ రమన్‌దీప్ సింగ్ ఎల్లప్పుడూ మద్దతు అందిస్తున్న మా సంబద్ధులు వ్రంకినేని రఘు కుమార్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు.వేడుకలో భాగంగా మా ప్రతిభాశాలి కేడెట్లు అందించిన అందమైన నృత్య ప్రదర్శన కార్యక్రమానికి మరింత అందాన్ని తీసుకువచ్చింది. ఎన్‌సిసి నినాదమైన ఏకతా అర్ అనుశాసన్ ను ఆచరణలో పెట్టుతూ సీనియర్ కేడెట్లు ,ఏఎన్ఓ సమీపంలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. అక్కడ నివసిస్తున్న పెద్దలకు పండ్లు అందజేసి, వారితో స్నేహపూర్వకంగా సమయం గడిపారు.

# శ్రీ సత్యసాయి బాబా పాటల సీడి విడుదల

మొదటిపేజి తరువాయి

శనివారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సినిమాలోని పాటల సీడి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సత్య సాయి సెంట్రల్ బోర్డు చైర్మన్ రత్నాకర్, రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్,రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, సత్యసాయి సెంట్రల్‌బోర్డ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వచ్చే విద్యా సంవత్సరం నాటికి జడ్పీ హైస్కూల్లో నూతన లేబరేటరీలు

మొదటిపేజి తరువాయి

అనంతరం రాష్ట్రశాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణమరాజు మాట్లాడుతూ ఉండి జిల్లా పరిషత్ గ్రౌండ్లో క్రికెట్ అసోసియేషన్ ద్వారా క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేసి జిల్లాలోని అత్యుత్తమ ఉన్నత పాఠశాలగా దీన్ని తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నిర్మాణ పనులువెంటనే మొదలుపెట్టి క్వాలిటీతో నిర్మించాలని వచ్చే విద్యాసంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు జిల్లా జిల్లా కలెక్టర్ సంయుక్తంగా గ్రామపంచాయతీ శానిటేషన్ కొరకు మహిళలకు గ్రీన్ టబ్బులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఉండి పంచాయతీ శానిటరీ స్టాఫ్ ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజును, కలెక్టర్ చదలవాడ నాగరాణిని కలిసి తమకు ఇళ్ల స్థలాలు లేవని ఇళ్ల స్థలాలు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు.స్పందించిన కలెక్టర్,ఎమ్మెల్యేలు తహసిల్దార్ నాగార్జున నిపిలిచి వీరి విషయం పరిశీలన చేసి తనకు ఒక నివేదిక పంపించాలని ఆమె ఆదేశించారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్,ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్‌రెడ్డి, డీఈవో ఇ.నారాయణ,డిపిఓ ఎంరామనాథరెడ్డి,డిసిఓ కే.మురళీకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.రామలక్ష్మి,ఆర్‌డబ్ల్యూ ఎస్ఎస్ఇ కె.శ్రీనివాస్, సమగ్ర శిక్ష డిఈఇ.జైపాల్ రాజు,అధికారులు, గ్రామ సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# 7న తెలగ కాపు ఆత్మీయ సమ్మేళనం : మండల అధ్యక్షులు అయ్యప్ప నాయుడు



నరసాపురం, మేజర్ న్యూస్: నియోజకవర్గ కాపు సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 7వ తేదీన తెలగ కాపు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు మండల కాపు సంఘం అధ్యక్షులు అడబాల అయ్యప్ప నాయుడు తెలిపారు.

మండలంలోని రుస్తుం బాధ పంచాయతీ లేస్ పార్క్ పక్కనే ఉన్న మామిడి తోటలో ఈ కార్యక్రమం జరుగుతుం దన్నారు. ఈ సందర్భంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజ కవర్గంలోని కాపులంతా కుటుంబ సమేతంగా హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అయ్యప్ప నాయుడు కోరారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే కాపు కుటుంబాలకు ఈ సమాచారాన్ని అందించమని, త్వరలో అన్ని కాపు కుటుంబాలకు తెలియజేస్తామన్నారు. వివిధ రంగాలలో నిష్ణాతులైన కాపు పెద్దలను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తామని తెలిపారు.

# కేంద్ర మంత్రి క్యాంప్ కార్యాలయం ప్రారంభంలో నర్సాపురం 'దేశం' నేతలు



భీమవరం / నరసాపురం,మేజర్ న్యూస్: భీమవరంలో ఆదివారం కేంద్ర ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ నూతన క్యాంప్ ఆఫీస్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు పితాని సత్యనారాయణతో పాటు ,నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, నరసాపురం ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, నరసాపురం పట్టణ మహిళా అధ్యక్షురాలు – రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొలచన శ్రీ పద్మ,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెమ్మడి శశిదేవి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నాగిడి రాంబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా సేవ చేయడమే లక్ష్యం

మొదటిపేజి తరువాయి

కొటికలపూడి గోవిందరావు, మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్,రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ కనకరాజు సూరి, ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, టీడీపీ సీనియర్ నాయకులు మెంటే పార్థసారథి, రామరాజు,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్ళపూడి రేణుక, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవితో పాటు కూటమి నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ నర్సాపురం పార్లమెంట్ పరిధిలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వివిధ సమస్యలను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.ఎన్.హెచ్ 165 నిర్మాణం కు నిధులు, నరసాపురం నుండి వందే భారత్, నూతన రైలు సర్వీసులు సాధించడం జరిగిందని, రైల్వే క్రాసింగ్‌ల వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఆర్.ఓ.బిల నిర్మాణం, పార్లమెంట్ పరిధిలోని స్మశానాల ఆధునీకరణ పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

శ్రీనివాస్ వర్మ పార్లమెంట్ సభ్యుడిగా ఉండటం ప్రజల అదృష్టం రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులను సాధించి పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న శ్రీనివాసవర్మకృషి అభినందనీయమని కొనియాడారు. శ్రీనివాస వర్మ మరో 20 ఏళ్లు నరసాపురం ఎంపీగా ఉండాలని తాను కోరుకుంటున్నానని మంత్రి నిమ్మల ఆకాంక్షించారు.ఈ మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పాందువ్వ శ్రీను, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ కనకరాజు సూరి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి - సంక్షేమాన్ని గడప గడపకు తీసుకువెళ్లండి

మొదటిపేజి తరువాయి

ఆర్థికంగా విధ్వంసం చేసాడన్నారు.రాష్ట్రానికి పారిశ్రామిక వేత్తల,పరిశ్రమలు క్యూకడుతుంటే జగన్ ఓర్వలేకపోతున్నారు .వైసీపీ పాలనలో అభివృద్ధి సంక్షేమాన్ని గాలికి వదిలేసిన వైసీపీ నాయకులకు ప్రజల వద్దకు వచ్చే అర్హత,మాట్లాడే హక్కు లేదన్నారు.నేడు కూటమి ప్రభుత్వంలో పెద్ద ఎత్తున గ్రావెల్ రహదారి నిర్మాణాలు చేపడుతున్నామని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఉభయగోదావరి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి,టిడిపి యామంచిలి మండల అధ్యక్షులు మామిడి పెద్దిరాజు,బోనం నాని సీతారామాంజనేయులు, తాళ్ల నాగరాజు ఆరుమెల్లి రామ శ్రీనివాస్, య లమంచిలి సొసైటీ అధ్యక్షులు బొప్పన హరి కిషోర్, కడలి గోపాలరావు, పీతల శ్రీనివాస్ తదితర పార్టీ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## నేడు జరిగే డిప్యూటీ సిఎం పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

మొదటిపేజి తరువాయి

పొరపాట్లకు తావు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.రాజవరం, ఐ.ఎస్.జగన్నాథపురంలలో ఉప ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాలకు సంబందించి ఆయా ప్రదేశాలలో అధికారులు చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టరు ఈ సందర్భంగా పరిశీలించారు.జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హెలిప్యాడ్ దిగి, తిరిగి వెళ్ళేంతవరకు కట్టుదిట్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు పూర్తిచేసామన్నారు.

భారీకేడింగు, ఐరన్ మెస్ పక్కాగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. పార్కింగు ప్లేస్లు, ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్నిచర్యలు తీసుకున్నామని అన్నారు.జిల్లా కలెక్టరు వెంట జిల్లా ఏఎస్పీ నక్కా సూర్యచంద్ర రావు,జంగారెడ్డిగూడెం ఆర్డీవో యం.వి.రమణ, వివిధ శాఖలు జిల్లా, మండల అధికారులు, దేవాలయ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి పెట్రోల్ బంక్‌లో 82 లక్షల కుంభకోణంపై విచారణ జరపాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు ఆర్టీసి డిజల్ ఆయిల్ బంకు లో జరిగిన 82 లక్షల రూపాయల కుంభకోణంపై సమగ్ర విచారణ చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గత రెండు మాసాలుగా ఆర్టీసీ ఆయిల్ బంకులో అవినీతి జరిగిందని వివిధ పత్రికలలో,ఎలక్ట్రానిక్ మీడియాలో కథనాలు వస్తున్నప్పటికీ ఆర్టీసీ యాజమాన్యం పోలీస్ దర్యాప్తుకు ఎందుకు సిద్ధం కాలేదో ? మిలీనియం ప్రశ్నగా మిగిలిపోయిందని ఆయన పేర్కొన్నారు. పోలీస్ దర్యాప్తు చేసి ఎవరైతే బాధ్యులుగా నిర్ధారించబడతారో వారిపై చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. పోలీస్ దర్యాప్తు చేయకుండా కొంతమంది అధికారులతో కొంతమంది జూనియర్ గుమస్తాలతో సుమారు 50 లక్షల రూపాయలు 9 మంది ద్వారా కట్టించుకుని వారిని స్కామ్ నుండి మినహాయించినట్లు తెలుస్తుందని,మరో నలుగురు మాకు సంబంధం లేదని డబ్బులు కట్టలేదని ఆ నలుగురిని ఆర్టీసీ యాజమాన్యం నాలుగు రోజుల క్రితం సస్పెండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఆర్టీసీ సంస్థకు సంబంధించిన 82 లక్షల రూపాయలు స్కామ్ జరిగితే,దానిపై సమగ్ర దర్యాప్తు జరపకుండా అవినీతితో సంబంధం ఉన్నవారు ఎవరో నిర్ధారించకుండా,కొంతమందితో కొంత డబ్బు కట్టించుకొని వారికి జరిగిన స్కాంతో సంబంధం లేనట్లు యాజమాన్యం పరిగణించడం చాలా అనుమానాలకు దారితీస్తుందని ఆయన అన్నారు.ఎవరిపై అయితే సస్పెండ్ విధించారో, ఆ సస్పెండ్ ఉత్తర్వులను తక్షణము రద్దు చేయాలని,ఆర్టీసీ ఆయిల్ బంక్ స్కాం పై సంపూర్ణ దర్యాప్తు చేసి దోషులను శిక్షించాలని బండి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.

## 5వ రోజుకు చేరిన మొక్కజొన్న రైతుల రిలే దీక్షలు

– సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు సంఘీభావం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని హనుమాన్ గూడెం గ్రామంలో మొక్కజొన్న రైతులు విత్తన పంట బకాయిలు కోసం చేపట్టిన రిలే దీక్షలు ఆదివారం ఐదో రోజు జరిగాయి. ఈ దీక్షలకు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ లింగరాజు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కంపెనీల పేర్లు లేకుండా స్థానికంగా మొక్కజొన్న సీడ్ ఆర్గనైజర్ విత్తనాలు అమ్ముతూ అమాయకులైన కొందరు రైతులను మోసగిస్తున్నారని, మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు, పోలీసులు జోక్యం చేసుకొని రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు లేకుంటే ఆందోళన ఉదృతం చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు మాట్లాడుతూ రైతులకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోసపోయిన మొక్కజొన్న విత్తన రైతులు పాల్గొన్నారు.


## ఎంపీడీవో కార్యాలయంలో సత్యసాయిబాబా జన్మదినోత్సవ వేడుకలు



**జంగారెడ్డిగూడెం ,మేజర్‌న్యూస్ :** జంగారెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం కీర్తిశేషులు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి జన్మదినోత్సవ వేడుకలు ఎంపీడీవో కేఆర్ఎస్ కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగాయి. బాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారి చుక్క గోపాలకృష్ణ,ఇన్చార్జ్ డిప్యూటీ ఎంపీడీవో సునీల్,టైపిస్ట్ సుధారాణి,కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ పెట్రోల్ బంక్‌లో అవినీతిని వెలికి తీయాలి

– విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలి : సిపిఎం



**ఏలూరు,మేజర్ న్యూస్ :**ఏలూరు ఆర్టీసీ పెట్రోల్ బంక్లో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని,దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఎం ఏలూరు జిల్లాకమిటీ తరపున ఆ పార్టీ జిల్లాకార్యదర్శి ఎ.రవి నేడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఏలూరు ఆర్టీసీ పెట్రోల్ బంకులో అవినీతి జరిగితే గుట్టు చప్పుడు కాకుండా ఏలూరు డిపో మేనేజర్ తో సహా తొమ్మిదిమంది నుండి 50 లక్షలకు పైగా వసూలు చేసి ఏవిధమైన చర్యలు లేకుండా కప్పిపుచ్చాలని ప్రయత్నాలు జరుగుతున్నట్లు పత్రికల్లో వార్తల రావడం బాధాకరం అన్నారు. డబ్బులు తిరిగి చెల్లిస్తే దోషులపై చర్యలు ఉండవా అని ఆయన ప్రశ్నించారు. విచ్చలవిడిగా అవినీతి చేసి తప్పులు అంగీకరించి డబ్బులు కడితే ఎటువంటి శిక్షలు లేకపోవడం తాము తప్పు చేయలేదని అందుకు రికవరీ చేయాల్సిన అవసరం లేదని నిలబడిన ఉద్యోగులపై చర్యలు తీసుకోవటం ఏలూరు ఆర్టీసీ అధికారులకే చెల్లిందని ఆయన దుయ్యబట్టారు.నలుగురు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు వేయడం అన్యాయం అన్నారు. ఎస్.డబ్ల్యు.ఎఫ్ రాష్ట్ర నాయకునిపై కక్ష సాధింపుతో వేటు వేస్తూ తప్పు చేయలేదని నికరంగా నిలబడ్డ మరో ముగ్గురు ఉద్యోగులపై కూడా వేటు వేయడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండించింది. ఆర్టీసీ పెట్రోల్ బంక్లో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని, దోషులను వెలికి తీయాలని, నేరాన్ని అంగీకరిస్తూ సొమ్ము చెల్లించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రవి డిమాండ్ చేశారు.

– విద్యార్థిని ఆత్మహత్యపై విచారణ జరపాలి –జంగారెడ్డిగూడెంలో వసతి గృహంలో పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకుని చనిపోవడం చాలా బాధాకరమన్నారు. దీని వెనుక అసలు కారణాలను సమగ్ర విచారణ ద్వారా వెలికితీసి కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన వసతి గృహాల్లో ప్రభుత్వం శ్రద్ధ, రక్షణ చర్యలకు అద్దం పడుతుందన్నారు. వసతిగృహాల్లో ఉన్నది వ్యవసాయ కార్మికులు,పేదలు కాబట్టి ఎంత నిర్లక్ష్యంగా ఉన్నా మనకేమిటిలే అన్నట్లుగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నట్లు ఇటీవల వస్తున్న అనేక వార్తలు వెల్లడి చేస్తున్నాయన్నారు. ఇకనైనా వసతిగృహాల్లో వసతులు, రక్షణ తదితర విషయాలపై ప్రభుత్వం సీరియస్ గా దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

## మసీదు అభివృద్ధి పనులకు రూ.1 లక్ష 80వేలు మంజూరు



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని రాజా పంగిడిగూడెం గ్రామంలో మజీద్ అభివృద్ధికి రూ.1లక్ష 80వేల రూపాయలు మంజూరు చేసి కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్,శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు చిత్రపటాల కు పాలాభిషేకం జరిగింది.ముఖ్య అతిథిగా రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరా సాహెబ్, ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు,మండల జనసేన పార్టీ అధ్యక్షులు దాకారపు నరసింహ మూర్తి, ఈ రాష్ట్రంలో అన్ని మతాలను గౌరవిస్తూ, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ.పార్టీ అధ్యక్షులు వడ్లపూడి వాసు, మండల మైనార్టీ సెల్ కార్యదర్శి జిలాని,గ్రామ పార్టీ నాయకులు వడ్లపూడి వాసు,గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ ఆరిఫ్, మండల మైనార్టీ విభాగం కార్యదర్శి, షేక్ బాబు కాలిషా, జబీర్,మక్బూల్,అబ్దుల్ సత్తార్, కాలి అశోక్,గ్రామ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వీల్ చైర్లు,కృత్రిమ అవయవాల కోసం నమోదు చేసుకోవాలి

**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** సామాజిక సేవా దృక్పథంతో ప్రముఖ సామాజికవేత్త దాకారపు కృష్ణ ఆధ్వర్యంలో కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు విజయవాడ సిఎస్ఆర్ నిధులతో 2025 డిసెంబర్ నెలలో దివ్యాంగులకు వీల్ చైర్స్,కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమం జరగనుందని నిర్వాహకులు ఆదివారం మీడియాకు ఓ ప్రకటనలో తెలిపారు. వీటిని పొందగలిగే వారు తమ పేర్లను ఈ నెల30 తేదీలోగా నమోదు చేసుకోవాలని తెలిపారు.అర్హత కలిగిన లబ్ధిదారులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు.ఈ అవకాశాన్ని ఉపయోగించుకొంది ఒకరికి ఒకరు సమాచారంఅందించుకోవాలని తెలిపారు.సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్లు 9553841547, 6304001826లను సంప్రదించాలని తెలిపారు.

## 4 లేబర్ చట్టాల అమలును వెంటనే నిలిపివేయాలి

– ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి రమణ డిమాండ్



**జంగారెడ్డి గూడెం ,మేజర్‌న్యూస్ :** ఈనెల 21నుండి నాలుగు లేబర్ చట్టాలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం అన్ని కార్మిక శాఖ కార్యాలయాలకు జీవోలు జారీ చేసిందని దీని వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు ఆందోళన చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఐ ఎఫ్‌టియు ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ లో నిరసన కార్యక్రమం చెయ్యడం జరిగింది ఈసందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.వి.రమణ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్న నాలుగు లేబర్ కోడ్లను శుక్రవారం నుండి అమలు చేయమని కేంద్ర ప్రభుత్వం అన్ని లేబర్ కార్యాలయాలకు జీవోలు పంపడం దుర్మార్గమైన చర్యని అనేక వందల సంవత్సరాలుగా కార్మికులు సాధించుకున్న హక్కులు చివరికి బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ కూడా కార్మిక వర్గం సాధించుకున్న హక్కులను కూడా నేడు కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేస్తున్నదని విమర్శించారు ఈ లేబర్ కోళ్ల వల్ల కార్మికులకు ఉద్యోగ భద్రత ఉపాధి భద్రత లేకుండా పోతుందని ఇది దుర్మార్గమైన చర్య అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎడ్లపల్లి ఏసు గద్దం నాగేంద్రకొత్తూరు సీతయ్యదొండపాటి వెంకటేశ్వర రావు దిర్శిపాము వెంకటేశు ఎడ్లపల్లి చిన్న శ్రీను కొలుకులూరి రాజా దొండపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# క్షీరపురి అన్నదాన సమాజం ప్రమాణ స్వీకారం






**పాలకొల్లు,మేజర్ న్యూస్:** శ్రీ క్షీరపుర అన్నదాత సమాజం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం జరిగింది, ముఖ్యఅతిథిగా రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు, అన్నదాన సమాజం అధ్యక్షులుగా తెలనాకుల కోటేశ్వరరావు, అలాగే సభ్యుల చేత మంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణంలో గల ప్రముఖ సత్రాలు, ప్రభుత్వ ఆసుపత్రి ఇలా అనేక రకాలైన గుప్త దానాలు చేసిన ఆర్యవైశ్యులను ఈ సందర్భంగా గుర్తు చేశారు, ప్రతి ఒక్కరూ మంచిగా పని చేసి ఈసంస్థలకు మంచి పేరు తీసుకువచ్చి సేవాభావంతో పనిచేయాలని ఆయన అన్నారు,మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌రావు పాల్గొని ప్రమాణస్వీకారం చేసిన అధ్యక్ష, సభ్యులకు శాలువాలు కప్పిపూలదండలు వేసి సత్కరించారు,ఈ కార్యక్రమంలో కర్నేని గౌరునాయుడు,రోజా రమణి, పిచ్చెట్టి బాబు,గండేటి వెంకటేశ్వరరావు, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు,

# భూపతిరాజు శ్రీనివాసరాజు, సాయిగీత దంపతులచే ఉచిత ధ్యానశిక్షణ




**పెనుమంత్ర,మేజర్‌న్యూస్ :** పెనుమంత్ర గ్రామంలో భూపతిరాజు శ్రీనివాసరాజు, సాయిగీత దంపతులచే నిర్మించిన బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ధ్యానమందిరంవద్ద ఉచిత ధ్యానశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కు చెందిన వారణాసి పద్మలత పాల్గొని జ్ఞానబోధ చేసి ధ్యానశిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా పద్మలత మాట్లాడుతూ ధ్యానగురువుపత్రీజీ ప్రబోధించిన ధ్యానసాధన ద్వారా మన వాస్తవానికి మనమే సృష్టికర్తలమని తెలుసుకుంటామని,మనం ఏది పంచితే అదే తిరిగి వస్తుందని, మన ఆలోచన, మాట, కర్మ ఒకటిగా ఉండటాన్ని త్రికరణశుద్ధి అంటారనితెలిపి అందరితో సామూహికధ్యానం చేయించారు. నిర్వాహకులు పద్మలత ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధ్యానరత్న దాట్ల రాయజగపతిరాజు మాట్లాడుతూ 2026 ఫిబ్రవరి 2తేదీనుండి 11వ తేదీవరకు విశాఖపట్నం జిల్లా గుమ్మకోట ప్రకృతి వ్యాలీలో నిర్వహించే మహాకరుణ ధ్యానమహాయజ్ఞంకు అందరూ తరలి రావాలనిపిలుపునిచ్చి,సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరింపజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిఎస్ఎస్ఎమ్ అధ్యక్షులు మేకా వెంకటేశ్వర రావు, పిరమిడ్ ధ్యానులు తోట మధు,భూపతిరాజు రాధ, యం. లక్ష్మి, మౌనిక,పద్మ, ఇందిరాభవాని, వెంకట్రామయ్య,పడాల సూర్యనారాయణ రెడ్డి, పార్వతి, ,సత్యవతి, రమ, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మానన సేవే మాధవ సేవగా భావించిన సత్య సాయి బాబా





**భీమవరం,మేజర్ న్యూస్ :** ఆదివారం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలను పురస్కరించుకొని భీమేశ్వర స్వామి దేవస్థానం సమీపంలోని శ్రీ సత్యసాయి బాబా మందిరం నందు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సత్య సాయి బాబా జన్మదిన వేడుకలను అధికారికంగా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. తొలుత సత్య సాయి బాబా చిత్రపటానికి జిల్లాకలెక్టర్ చదలవాడనాగరాణి,ఆచంట శాసన సభ్యులు పితాని సత్యనారాయణ,జిల్లాజాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, తదితరులు పూలమాలను అలంకరించి సత్యసాయి బాబాను స్మరించుకున్నారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సత్య సాయి బాబా మానన సేవే మాధవ సేవగా భావించి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఎవ్వరిని నొప్పించకూడదు అనేది శ్రీ సత్యసాయిబాబా సిద్దాంతమని అన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు అనేసందేశంతో మానవసేవే. మాధవ సేవగా ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రజలకు విద్య, వైద్య పరంగా భగవాన్ సత్యసాయిబాబా అనేక సేవలు అందించారు అన్నారు. రాయలసీమ వంటి వెనుకబడిన జిల్లాలలో ప్రజలకు త్రాగునీటి సమస్య పరిష్కారానికి భగవాన్ సత్యసాయి బాబా కోట్లాది రూపాయలు వెచ్చించి త్రాగునీరు సమస్యను పరిష్కరించారు. శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, సత్య సాయిబాబా సేవా సంస్థ సభ్యులు సంయుక్తంగా సత్యసాయి బాబా శత వార్షికలోగో, 2026 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం సత్య సాయి బాబా సేవ సమితి ప్రతినిధులు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డిలను దుస్సాలువ తో ఘనంగా సత్కరించారు.

తొలుత సత్య సాయి సేవ సమితి సభ్యులు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిలను మంగళ వాయిద్యాలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యప్రదర్శన ఆధ్యాంతం ఆకట్టుకున్నాయి.ఈకార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డిఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు,శ్రీరామపురం సత్య సాయి బాబా సేవా సంస్థ కన్వీనర్లు గుడివాడ కృష్ణ, ఆర్ వి ఎస్ చలపతి, ఆనంద ఫౌండేషన్ చైర్మన్ విశ్వనాథరాజు, సంఘ సేవకులు కంతేటి వెంకటరాజు, సత్య సాయి బాబా సేవకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## బెయెర్షెబా మినిస్ట్రీస్ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే చింతమనేని





**పెదవేగి, మేజర్‌న్యూస్ :** రెండు దశాబ్దాల పైగా తన రాజకీయ జీవితంలో కష్టాల్లో ఉన్న ఎంతోమంది పేద ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజలందరి గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న గొప్ప వ్యక్తి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అని బెయెర్షెబా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బ్రదర్ కే.సాల్మన్ రాజు అన్నారు.జగన్నాధపురం గ్రామంలో ఆదివారం బెయెర్షెబా మినిస్ట్రీస్ ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జరుగుతున్న సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని నిర్వాహకులకు, విశ్వాసులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రార్థనా మందిరంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈవైద్య శిబిరంలో చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన ప్రజలు వైద్య సేవలు పొందారు.సిల్వర్‌జూబ్లీ వేడుకల్లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యేని మినిస్ట్రీస్ నిర్వాహకులు బ్రదర్ సాల్మన్ రాజు మరియు వారి సిబ్బంది శాలువాలతో సత్కరించి మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్నాధపురం గ్రామంలో బెయెర్షెబా మినిస్ట్రీస్ ఏర్పాటు చేసి 25సంవత్సరాలు పూర్తి అవ్వడం ఎంతో అభినందనీయమని ఈ సందర్భంగా సామాజిక సేవా దృక్పథంతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి కేవలం పరీక్షలు మాత్రమే కాకుండా వారి సంస్థ తరఫున ఉచితంగా మందులు సైతంఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని, ప్రజలకు సేవలు అందిస్తున్న వ్యవస్థాపకులు బ్రదర్‌సాల్మన్ రాజు, ప్రార్థనలకు హాజరైన విశ్వాసులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## జడ్పీటిసి పోల్నాటి బాబ్జికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం జడ్పీటిసి, జనసేన పార్టీ నాయకులు పోల్నాటి బాబ్జి పుట్టినరోజు వేడుకలు మండలంలోని శ్రీనివాసపురంలో ఆయన స్వగ్రామంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు సొంగా రోషన్ కుమార్,చిర్రి బాలరాజు, బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొని బాబ్జికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు బాబ్జి సర్పంచ్ గా, ఎంపీడీవోగా, జడ్పీటిసిగా గత 2 దశాబ్దాల నుండి ప్రజా ప్రతినిధిగా సేవలందిస్తూ, ప్రజా నాయకునిగా గుర్తింపు పొందారని, త్వరలోనే పార్టీలో కాకుండా కూటమి ప్రభుత్వంలో కూడా మంచి పదవిని పొందుతారని ఆశాభావం ప్రకటించారు. బాబ్జీని అభినందించిన వారిలో మండల టిడిపి అధ్యక్షులు కుక్కల మాధవరావు, టిడిపి సీనియర్ నాయకులు రావూరి కృష్ణ , చింతలపూడి ఏఎంసి వైస్ చైర్మన్ మారిశెట్టి సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

### ఎంపీడీవో కార్యాలయంలో సాయిబాబా జయంతి వేడుకలు



**కామవరపుకోట, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం పుట్టపర్తి సాయిబాబా జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో బి.శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పుట్టపర్తి సాయిబాబా సమాజానికి చేసిన సేవలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకున్నారు.రాయలసీమ లాంటి వెనకపడిన ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన మహెూన్నత వ్యక్తి సాయిబాబా అని అధికారులు తెలిపారు.

కార్యక్రమంలో కార్యాలయ ఏవో ఎన్.బి సత్యవేణి, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# దివంగత బిజెపి కార్యకర్త లక్ష్మీ శ్రీనివాస్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన





**– చేసిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ : కష్టపడ్డ కార్యకర్తలకు అండగా నిలుస్తామని హామీ**

**పాలకోడేరు,మేజర్‌న్యూస్** : కష్టపడి పనిచేసే ప్రతి బీజేపీ కార్యకర్తకు తప్పక గుర్తింపు ఉంటుందని, పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించిన కార్యకర్తల కుటుంబాలకు కష్టకాలంలో అండగా ఉంటామని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఆదివారం పాలకోడేరు మండలం గొల్లలకోడేరులో దివంగత బీజేపీ సీనియర్ కార్యకర్త మెట్ట లక్ష్మీ శ్రీనివాస్ కుటుంబానికి ఇంటి నిర్మాణానికి శ్రీనివాసవర్మ శంకుస్థాపన చేశారు. భీమవరంలో భారతీయ జనతా పార్టీలో కీలకంగా వ్యవహరించిన సీనియర్ కార్యకర్త మెట్ట లక్ష్మీ శ్రీనివాస్ 2021లో కరోనా కారణంగా మృతి చెందారు.అప్పుడే వారి కుటుంబానికి అండగా ఉంటామని శ్రీనివాస వర్మ, బిజెపి నాయకులు హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం వారి పరిస్థితి తెలుసుకొని లక్ష్మి శ్రీనివాస్ కుటుంబానికి సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలని భావించిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ సతీ సమేతంగా వెళ్లి గొల్లలకోడేరులో ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కలిదిండి వినోద్ వర్మ,తోటగంగరాజు, సీనియర్ నాయకులు పేరిచర్ల సుభాష్ రాజు,జిల్లా ఉపాధ్యక్షులుకాగిత సురేంద్ర,వెంకటేశ్వర్లు, సేలం లక్ష్మీపార్వతి,కోరా రామ్మూర్తి, పాలకోడేరు మండల బీజేపీ అధ్యక్షులు బలరామకృష్ణంరాజు,దివంగత లక్ష్మీ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు : ఎమ్మెల్యే రోషన్ కుమార్





**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్** : చింతలపూడి నియోజకవర్గంలోని 4 మండలాల్లో అన్ని రహదారులను త్వరలోనే పూర్తి చేయిస్తామని ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్‌తెలిపారు.

జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాస పురంలో ఆయన ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు,బొలిశెట్టి శ్రీనివాస్ కలిసి పాల్గొన్నారు. రూ.3కోట్లతో నిర్మాణం చేస్తున్న సిసి రోడ్డు, ఇతర అభివృద్ధి పనులను శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.30 కోట్లతో సీసీరోడ్లు,రూ.80 కోట్లతో బీటీ ,ఆర్అండ్‌బి రోడ్లు నిర్మాణం జరిగాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అంటే మాటల ప్రభుత్వంకాదు చేతల ప్రభుత్వం అని తెలిపారు.

ఈకార్యక్రమంలో జడ్పిటిసి పోల్నాటి బాబ్జి,చింతలపూడి ఏఎంసీచైర్మన్ మారిశెట్టి సత్య నారాయణ, రావూరి కృష్ణ,ఎలికె ప్రసాద్,టిడిపి మండల అధ్యక్షుడు కుక్కల మాధవరావు, తదితరులు ఉన్నారు.

# ప్రేమా,సేవాభావం ఉన్నంత వరకు మనమధ్యే శ్రీసత్యసాయి బాబా



**ఏలూరు,మేజర్ న్యూస్** : జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో ఆదివారం శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వ పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. శ్రీసత్యసాయి బాబా జయంతి మహెూత్సవాలకు జ్యోతి ప్రజ్వలన చేసి,శ్రీ సత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాలలను వేసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, జిల్లా సత్యసాయి సేవా సంస్థ ప్రతినిధులతో కలిసి శ్రీ సత్యసాయిబాబా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు జిల్లాలో శ్రీసత్యసాయి బాబా 100వ పుట్టినరోజు సందర్భంగా శత జయంతి ఉత్సవాలను జిల్లాలో వాడవాడాలా ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. సాయిబాబా జన్మించి వంద సంవత్సరాలు అయినా ఈరోజు కూడా జన్మదిన వేడుకలు ఇంత ఘనంగా జరుపుకుంటున్నామంటే ఆయనచేసిన సేవాకార్యక్రమాలు నిదర్శనమ న్నారు.

ప్రతి ఒక్కరూ తమకు తోచిన సేవ చెయ్యాలని, అప్పుడే జీవితం సార్థకత చేకూరుతుందని బాబా చెప్పిన సందేశం ప్రతి ఒక్కరికి ఆలోచన కలుగుతాయని అన్నారు.మనుషుల్లో ప్రేమ ఉన్నంతవరకు సత్యసాయి బాబా మనమధ్యే ఉంటారని,బాబా చూపిన బాటలో మనమంతా పయనించాలని అన్నారు.సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ ద్వారా కీలకమైన శస్త్రచికిత్సలు చేస్తూ లక్షలాదిమందికి పునర్జన్మ నిస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూఅధికారి వి.విశ్వేశ్వర రావు,ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్,ఏవో యన్.వి. నాంచారయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు,ఉద్యోగులు,శ్రీ సత్యసాయి సేవా సమితి జిల్లా ఇంచార్చి సోడిశెట్టి శాంత కుమార్,ఏలూరుసమితి కన్వీనరు పైడేటిరామా రావు, స్పిరిట్యువల్ కో–ఆర్డినేటరు డి.శ్రీనివాసా చార్యులు, సత్యసాయి సేవాసంస్థ కార్యకర్తలు, స్థానిక భక్తజనం, తదితర ప్రభృతులు పాల్గొన్నారు.

## నేటి నుండి రైతన్న - మీకోసం కార్యక్రమం : ఎంఏఓ భవాని



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వాదేశాల మేరకు నేటి నుండి 24 నుండి డిసెంబర్ 3వ తేది వరకు మండలంలోని వ్యవసాయ శాఖ అనుబంధాల శాఖల సిబ్బంది ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారిణి జె భవాని తెలిపారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ 6 రోజులు రైతు సేవా కేంద్రం పరిధిలో ఉన్న రైతుల ఇళ్ళకి వెళ్లి సర్వే చేసి సమాచారం తీసుకుంటామని, ఈ నెల 30 నుండి డిసెంబర్ 3 వరకు రైతుల నుండి సేకరించిన సమాచారాన్ని మొత్తం విశ్లేషించి,రైతు భరోసాకేంద్ర పరిధిలో ఉన్న రైతులు గురించి ఒక జాబితా అని తయారు చేస్తారని తెలిపారు. రైతు సేవ కేంద్రం వద్ద రైతులందరికీ సమావేశం ఏర్పాటు చేసి తయారు చేసి జాబితా గురించి వివరిస్తారని తెలిపారు.ఈ సర్వేలో పాల్గొని అధికారులు రైతు సేవ కేంద్ర సిబ్బంది, పశుసంవర్ధక శాఖ సహాయకుడు, గ్రామ విఆర్ఓ,అభ్యుదయ రైతులు, నీటి సంఘ సభ్యులు, ప్రాథమిక సహకార సంఘం సభ్యులు, ఏఎంసీ సభ్యులు తదితరులు ఏవో పాల్గొంటారని తెలిపారు.

## గుబ్బల ఆంజనేయులు ఆశయ సాధన కృషి చేయాలి

**– సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు**



**యలమంచిలి, మేజర్ న్యూస్ :** సిపిఎం సీనియర్ నేత యలమంచిలి గ్రామానికి చెందిన మాజీ శాఖ కార్యదర్శి గుబ్బల ఆంజనేయులు ఇటీవల మృతి చెందిన విషయం విధితమే ఈ నేపథ్యంలో ఆదివారం యలమంచిలిలో ఆంజనేయులు సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు చిత్రపటానికి సిపిఎం నాయకులు తో పాటు వారి కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శ కానేటి బాలరాజు మాట్లాడుతూ 1980 నుండి ఇప్పటివరకు సుమారు 45 సంవత్సరాల పాటు ఆంజనేయులు పార్టీ సభ్యునిగా కొనసాగుతూ అనేక ప్రజా సమస్యలపై పార్టీ తరపున జరిగిన పోరాటాలు ఆందోళనలో ధర్నాలో ఎంతో చైతన్యవంతంగా చురుగ్గా పాల్గొనేవారిని అటువంటి నాయకుడుని కోల్పోవడం పార్టీకి వారి కుటుంబ సభ్యులకు కుటుంబానికి కూడా తీరని లోటుని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు కుటుంబ సభ్యులు, సిపిఎం నాయకులు బాతిరెడ్డి జార్జి దేవ సుధాకర్ గొల్ల ఏడుకొండల శ్రీనివాస్ మామిడి శెట్టి కృష్ణ,శెట్టిమిట్టి భాస్కరరావు కేత శ్రీను,తాడి ఉదయ్,యడ్ల మోహన్ రావు, కొప్పిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దేవుని సేవ దీవెనకరం : డాక్టర్ ఫాదర్ పి బాల



**దెందులూరు, మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక చింతన నిబద్ధత సేవాభావంతో దేవుని సేవ దీవెనకరమని ఆర్ సి యం ఏలూరు పీఠం వికార్ జనరల్ డాక్టర్ ఫాదర్ పి బాల అన్నారు. ఆదివారం సోమవరప్పాడు సెంట్ జాన్స్ బిఈడి కళాశాలలో 15 మంది ఫాదర్ లతో కలిసి డాక్టర్ బాల దివ్యపూజ బలి అర్పించారు. ఫాదర్ తోట గాబ్రియేలు ఫాదర్ మోజెస్ ఫాదర్ బాబు జార్జి మాట్లాడుతూ దేవుని సేవలో ఆధ్యాత్మిక విద్య వైద్య మౌలిక వసతుల కల్పన సేవా రంగాల్లో 38 సంవత్సరాలు వివిధ హెూదాల్లో ఏలూరు పీఠంలో దేవుని సేవలు అందించిన డాక్టర్ బాల అభినందనలు అన్నారు. అనంతరం ఏలూరు పీఠం ప్రజలు వివిధ కారణాలవల్ల అనారోగ్యంతో ఉన్న బాధితుల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# శక్తి యాప్‌తో మహిళలు,యువతులకు రక్షణ




– మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి రవిచంద్ర

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ ఆదేశాలపై ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ యు.రవిచంద్ర,శక్తి టీం సభ్యులు శక్తి యాప్ ఉపయోగాలను గురించి సదస్సును శ్రీఆదిత్య కాలేజీ విద్యార్థుల కు అవగాహన నిర్వహించారు.శక్తి యాప్ మహిళా భద్రతకు సంబంధించిన అత్యవసర స్పందన మొబైల్ అప్లికేషన్. దీనిని ఆంధ్రప్రదేశ్ పోలీస్‌శాఖ అభివృద్ధిచేసింది.ఇదిముఖ్యంగా మహిళలు, బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించేందుకు రూపొందించబడింది అని,ఏది అయినా అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ను ఉపయోగించిన ఎడల లేదా డయల్ 112 కు సమాచారం అందించిన ఎడల.దీని ద్వారా సమీప శక్తి టీం గస్తీ బృందం తక్షణమే మీ వద్దకు చేరుకోగలదు అని డి.ఎస్.పి వివరించారు.మహిళా రక్షణపై నమ్మకమైన సాధనం ఈయాప్ ద్వారా మహిళలు రాత్రి పూట లేదా ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు భద్రత గా భావించవచ్చు.అవగాహన శక్తి యాప్ లో మహిళల హక్కులు, చట్టాలు, పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్లు మొదలైన సమాచారం లభిస్తుంది.సైబర్ నేరాలు, హరాస్మెంట్ వంటి వాటి గురించి కూడా అవగాహన పొందవచ్చు.హెల్ప్ లైన్ నెంబర్లను అందుబాటులో ఉన్నాయని,112 ఎమర్జెన్సీ నెంబర్,181 మహిళా హెల్ప్ లైన్ వంటి నెంబర్లను నేరుగా యాప్ నుండి కాల్ చేయవచ్చు అని వివరించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ మహిళా ఎస్ఐ నాగమణి ఏలూరు 1 టౌన్ ఎస్ఐ దుర్గా ప్రసాద్,శక్తి టీం సభ్యులు, ఆదిత్య కాలేజీ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా సర్వే ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం

– మూడవసారి కూడా జిల్లా అధ్యక్షులుగా రమణారావు





**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం ఏలూరు జిల్లా కార్యవర్గ సభ్యులను ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఎన్నికల అధికారి వారి ఆదేశానుసారం ఏలూరు జిల్లా నందు కె బాల వెంకటేష్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సమక్షంలో సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మూడవసారి కూడా టీవీఎస్ వి రమణ రావు ని అధ్యక్షులుగా, ఎం విష్ణుమూర్తి ని ఉపాధ్యక్షులుగా, ఎన్. ధర్మ రావు ని కార్యదర్శి గా ఎం ప్రదీప్ కుమార్‌ని, సహాయ కార్యదర్శిగా నాగజ్యోతి ని ట్రెజరర్ గా పి రమాదేవిని ఎన్నుకున్నారు. మహమ్మద్ సముద్దీన్, కే శ్రీనివాస్ రెడ్డి, కె రవికుమార్, ఎస్ రాజశేఖర్ రెడ్డి, ఈ రమేష్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సంఘ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పిల్లలు బైకు నడిపేప్పుడు ఇంటి గురించి ఆలోచన చేయాలి



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** చదువుకొనే పిల్లలు బైకులు నడపడంలో జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా ఇంటి గురించి ఆలోచన చేయాలని మండలంలోని మార్టేరు విద్యా వికాస్ ఇంగ్లీష్ స్కూల్ కరస్పాండెంట్ బోడపాటి సోమేశ్వరరావు, నెగ్గిపూడి మోడల్ స్కూల్ టీచర్ జయశ్రీ దంపతులు అన్నారు.

ఆదివారం స్థానిక మానవతా సంస్థ కు25 వేల రూపాయల విరాళాన్ని సంస్థ లో శాశ్వత సభ్యత్వం కింద, ఇటీవల బైకు ప్రమాదంలో విద్యార్థి దశలో అకాల మరణం చెందిన తమ కుమారుడు స్వర్గీయ బోడపాటి నర్సింహ సాయి ప్రణీత్ పేరిట అందజేసి నట్టు వారు పేర్కొన్నారు. మానవతా సంస్థ చేస్తున్న స్వచ్ఛంద సేవలు మరింత విస్తరణ చెందాలని దంపతులు ఇద్దరూ అన్నారు.

# ఘనంగా పాత్రికేయుల ఆత్మీయ సమ్మేళనం





**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ ఆత్మీయ సమ్మేళన సమావేశం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు వైభవంగా జరిగింది.అధ్యక్షులు తమ్మిశెట్టి రంగ సురేష్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు ఆహ్లాద భరితంగా వినోద కార్యక్రమాలతో రంగ రంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ప్రముఖులు సిఐ ఆది ప్రసాద్ ఎస్సై బాదం శ్రీనివాస్ లు పాల్గొని మహిళలకు బంగారు లక్ష్మీదేవి ప్రతిమలు అందజేశారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు వడ్డీ రఘురాం నాయుడు, వైయస్సార్సీపీ యువనేత కొట్టు నాగేంద్ర, బిజెపి జిల్లా నాయకులు నరిసే సోమేశ్వర రావు, జీకే ఆనంద్, జనసేన నాయకులు పట్టణ అధ్యక్షుడు వర్తన పల్లి కాశి సోమరాజు, స్టార్ హాస్పిటల్ అధినేత రవిశంకర్, గ్రంధి సత్యనారాయణ,నిమ్మల నాని, షేక్ బాజీ,పలువురు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాత్రికేయులు సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు.ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన పలువురు ముఖ్య జిల్లా అధినేతలు సత్కరించి బహుమతులు అందజేశారు.

## కార్టూనిస్ట్ ఎం జె.సుజయ్ కృష్ణ కు సన్మానం





**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఎన్.టీ.ఆర్.జిల్లా, రాష్ట్ర సంస్కృతి రాజధాని విజయవాడలో జిల్లా కలెక్టర్ శ్రీ.లక్ష్మి శమహా సంకల్పంతో. మల్లె తీగ మాస పత్రిక వారి సౌజన్యంతో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు ఈ నెల 22,23 తేదిలలో జరిగాయి. దానిలో భాగంగా ఏలూరు నగరానికి చెందిన ప్రముఖ కార్టూనిస్ట్, చిత్రకారుడు,కవి, రచయిత, ఉపాధ్యాయుడు ఎం.జె.సుజయ్ కృష్ణ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అవనిగడ్డ ఎం.ఎల్.ఏ.బుద్ధ ప్రసాద్, నగర ప్రముఖులు, పలువురు సాహితీవేత్తలు,కవులు, కార్టూనిస్టులు పాల్గున్నారు.

## వైసిపి నేత అల్లం సత్యనారాయణ రెడ్డి మృతి



**పెనుమంట్ర,మేజర్ న్యూస్:** నెగిపూడి గ్రామ వైయస్సార్ పార్టీ అధ్యక్షులు, గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ అల్లం బాలసాయిరెడ్డి కి పితృ వియోగం కలిగింది.శనివారం సాయంత్రం ఆయన తండ్రి అల్లం సత్యనారాయణ రెడ్డి (75) వృద్ధాప్యం కారణంగా మృతి చెందారు. వారికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన మృతికి పట్ల పలువురు వైసిపి నాయకులు, నెగ్గిపూడి పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు తమ సంతాపం తెలిపారు.

## దగ్గులూరు లో వైసిపి నేతల చే గడపగడపకు కోటి సంతకాల సేకరణ





**పాలకొల్లు, మేజర్ న్యూస్:** మండలంలో దగ్గులూరు గ్రామంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టింది, గడపగడపకు తిరిగి ప్రజల యొక్క అభిప్రాయాలను తెలుసుకుని సంతకాలు చేయించారు,ఈ సందర్భంగా పాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు మాట్లాడుతూ కూ టమి ప్రభుత్వం వైద్య పేద విద్యార్థులకు అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు. స్టేట్ వైసిపి మహిళ విభాగ ప్రధాన కార్యదర్శి, కాకినాడ జిల్లా మహిళా ఇన్చార్జ్ కర్ర జయ సరిత మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయాన్ని తుంగలోకి తొక్కి కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థిని విద్యార్థులకు ఎనలేని అన్యాయం చేస్తుందని ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు జడ్పిటిసి నడపన గోవిందరాజులు నాయుడు, గుణ్ణం నాగబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల తాతాజీ,రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెమ్ ఆనంద ప్రకాష్, కే వెంకట్రావు, మై కాపుల ప్రసాద్ రావు, మండల పార్టీ ప్రెసిడెంట్ యేసు రాజు, దగ్గులూరు వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథన్ పేరయ్య ,మద్ద చంద్రకళ, వీర మల్లికార్జునరావు, దేవ రాజేష్, జోగాడ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ మెడికోస్,తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో 14 గ్రామాలలో ఉచిత మెగా వైద్య శిబిరాలు





**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్వాస్థ్య సేవ – రాష్ట్ర సేవ' అనే నినాదంతో నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ ,తపన ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏలూరు చుట్టుపక్కల ఉన్న 14 గ్రామాలలో మెగా ఉచిత వైద్య శిబిరాలను ఆదివారం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఆరోగ్య సేవ ద్వారా దేశ సేవ చేయవచ్చనే మహోన్నత లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ శిబిరాలలో దాదాపు 100 మంది వైద్య విద్యార్థులు,20 మంది అనుభవజ్ఞులైన డాక్టర్లు వివిధ గ్రామాలలో ఉన్న సుమారు 800 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి ఉచితంగా తగిన మందులను పంపిణీ చేశారు. వైద్య విద్యార్థులు తమ సేవలను ఇంతటితో ఆపకుండా, రాబోయే రోజుల్లో తిరిగి అదే గ్రామాలను సందర్శించి, ప్రజలకు అవసరమైన మరిన్ని ఆరోగ్య సూచనలు, అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారని నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ ప్రాంత సంఘటన కార్యదర్శి డాక్టర్ సాగర్ కుళ్ళాయి రెడ్డి అన్నారు. వైద్య విద్యార్థులు ఈ స్ఫూర్తిని వారి జీవితాంతం కొనసాగించి, సమాజంలో మంచి, నిబద్ధత కలిగిన వైద్యులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ రావు,డాక్టర్ విజయలక్ష్మి, సాయి నాథ్ రెడ్డి,సాహిత్య, రాఘవ రెడ్డి తదితరులు పాల్గొని తమ సేవలను అందించారు.

## ఎన్‌సిసిడే సందర్భంగా సేవా కార్యక్రమాలు



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ వై ఎన్ కళాశాలలో ఎన్.సి.సి. డే సందర్భంగా 7 ఆంధ్ర నావల్ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా ఎన్.సి.సి. క్యాడెట్లు ఉత్సాహంగా పాల్గొని, మొక్కలు నాటడం, పరిసరాల శుభ్రత వంటి కార్యక్రమాలను చేపట్టి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సేవ అందించారు. అనంతరం గోదావరి నది తీర ప్రాంతంలో పారిశుద్ధ్య చేశారు.ఈ సందర్భంగా క్యాడెట్లు ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను తొలగించి ప్రజల్లో పర్యావరణముపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న 7 ఆంధ్ర నావల్ యూనిట్ సి ఓ లెఫ్టినెంట్ కమాండర్ చిట్టి రోహిత్ కుమార్ మాట్లాడుతూ ఎన్సిసి సొసైటీ విలువలు కోసం,దేశ ప్రాధాన్యత కోసం,యువతలో సేవా భావం, సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యమని' తెలిపారు.మెయిన్ రోడ్ బస్ స్టాప్ నుండి రైల్వే స్టేషన్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్.రౌత్రాయ్,అసోసియేట్ ఎన్. సి.సి ఆఫీసర్ జి.సునీత, పి.ఐ ఎన్.సి.సి.ప్రథమ బోధకుడు మద్ది ధర్మ రాజు,క్యాడెట్లు వివిధ కళాశాలలు విద్యాసంస్థల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్య సాయిబాబా శత జయంతి వేడుకలు



**పెనుగొండ ,మేజర్ న్యూస్:** పెనుగొండ మం డలం సిద్ధాంతంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శత జయంతి ఉత్సవాలను ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం వందలాది మంది భక్తులు పాల్గొన్న నగర సంకీర్తనతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సాయం త్రం చౌదరి రామాలయం వద్ద సత్య సాయి భజనమండలి ఆధ్వర్యంలో భజనలు నిర్వహించగా ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంది. మధ్యాహ్నం సిద్ధాంతం పురవీధులలో స్వామివారి గ్రామోత్స వం వేడుకగా నిర్వహించారు.శత జయంతి పురస్కరిం చుకుని 100 మంది నిరుపేదలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం వంద దీపాలతో దీపోత్సవం,భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి బాబా భజన కన్వీనర్ ఆరుమిల్లి సాయిబాబా, బాల వికాస్ కన్వీనర్ గోకవరపు సుజాతతో పాటు మహిళలు, భక్తులు, బాలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వం ప్రసాదించే నడిపూడి సుబ్రహ్మణ్యేశ్వరుడు





**పెనుగొండ,మేజర్ న్యూస్:** కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా నడిపూడి సుబ్రహ్మణ్యేశ్వరుడు పూజలందుకుంటున్నాడు.స్వామి ఆరాధనతో సర్వం ప్రాప్తిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.పెనుగొండ మండలం నడిపూడి శ్రీ వల్లి దేవసేన సమేత స్వయంభు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి కళ్యాణ మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆదిమూలం వెంకట సత్యనారాయణ, ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ నెక్కంటి సురేష్ బాబు తెలిపారు. నేటి నుండి ఈనెల 30 వ తేదీ వరకు షష్టి కల్యాణ మహోత్సవాలను ఆలయ అర్చకులు పూజ్యం పవన్ కుమార్ శర్మ వేద మంత్రోచ్ఛారణలతో నిర్వహిస్తారు.నేడు అంకురార్పణ, ధ్వజారోహణ, 25వ తేదీ మంగళవారం రాత్రి నడిపూడి వాస్తవ్యులు మన్నే వెంకటనారాయణ కుటుంబ సభ్యులచే శ్రీ సుబ్రహ్మణ్యే శ్వర స్వామి వారి కళ్యాణం, అనంతరం బాణాసంచా కాల్పులతో స్వామివారి గ్రామోత్సవం, 26వ తేదీ బుధవారం షష్టి పురస్కరించుకొని స్వామివార్ల దర్శనం అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు కనుల పండు వగా రథోత్సవం, రాత్రి కూచిపూడి జానపద నృత్యదర్శన, 27వ తేదీ గురు వారం మధ్యాహ్నం 3 గంటలకు తణుకు అంబికా డాన్స్ అకాడమీ వారిచే కూచిపూడి జానపద ప్రదర్శన, రాత్రి 7:30కు నడిపూడి వాస్తవ్యులు నెక్కంటి వీర వెంకట సత్యనారాయణ (సత్య చిత్ర నిర్మాత) కుటుంబ సభ్యులచే స్వామివారి కల్యాణోత్సవము, 28 శుక్రవారం ఉదయం స్వామి వార్ల త్రిశూల స్నానం, మహా పూర్ణాహుతి, రాత్రి 8 గంటలకు వేడుకగా శ్రీ పుష్ప యాగము, 30వ తేదీ ఆదివారం ఉదయం మహా పూర్ణాహుతి, శక్తి ఆయుధములకు తీర్థ స్థానములు,రాత్రి 8 గంటలకు శ్రీ పుష్ప యాగము అతి వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని భక్తులు పాల్గొని స్వామివారిని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# ఐఏఎల్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా అశోక్ కుమార్ ఏకగ్రీవం




**ఇరగవరం మేజర్ న్యూస్ :** ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ (ఐఏఎల్) రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా న్యాయవాది ఏలూరి అశోక్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఆదివారం జరిగిన ఐఏఎల్ రాష్ట్ర కమిటీ సమావేశంలో తణుకు బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాది ఏలూరి అశోక్ కుమార్ ను నేషనల్ జనరల్ సెక్రటరీ రాష్ట్ర,అధ్యక్షులు చలసాని అజయ్ కుమార్,రాష్ట్ర జనరల్ సెక్రటరీ సురేష్ కుమార్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించిన్నట్లు చెప్పారు.సందర్భంగా రాష్ట్ర ఐఏఎల్ న్యాయవాదులు అశోక్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆదేశాలు ప్రకారం బాధ్యతగా పనిచేస్తానని చెప్పారు. రాబోయే స్టేట్ బార్ కౌన్సిల్ ఎలక్షన్‌లో ఐఏఎల్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ సెక్రటరీ షరీఫ్, స్టేట్ నాయకులు అడబాల దుర్గా ప్రశాంతి నంద,స్టేట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సత్యసాయిబాబా సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం : ఎమ్మెల్యే 'ఆరిమిల్లి'



**తణుకు,మేజర్ న్యూస్ :** సత్యం, ధర్మం,శాంతి, ప్రేమ, అహింస వంటి ధర్మాలను ఆచరించి భగవాన్ సత్య సాయిబాబా ప్రపంచవ్యాప్తంగా భగవత్ స్వరూపుడుగా పూజింపబడుతున్నారని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఆదివారం భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సత్య సాయిబాబా మానన సేవే మాధవసేవగా భావించి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఎవరినీ నొప్పించకూడదు అనేది సత్య సాయిబాబా సిద్ధాంతమని చెప్పారు.సత్యం, ధర్మం,శాంతి, ప్రేమ,అహింసా అనేవి సత్యసాయి బాబా ప్రవచించిన ఐదు సూత్రాలుగా పేర్కొన్నారు.సత్యసాయి బాబా చెప్పిన సిద్ధాంతాలను సూత్రాలను పాటిస్తే ప్రపంచమంతా శాంతిగా ఉంటుందన్నారు. దేశంలో ప్రజలకు తాగునీరు, విద్య, వైద్య రంగాలలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు.

## ఘనంగా సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలు



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి బాబా శత వర్ష జయంతి పురస్కరించుకొని, కొయ్యలగూడెం మండలంలోని పలు గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కన్నాయగూడెం గ్రామంలో ఉదయం ప్రత్యేక పూజలతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. బాబా వారి శత జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమం అనంతరం పల్లకి సేవను భక్త జనులు విశేషంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడిన వక్తలు, శ్రీ సత్యసాయిబాబా చేసిన సేవలను స్మరించుకున్నారు. ముఖ్యంగా గోదావరి నీటి ద్వారా ప్రజలకు త్రాగునీరు అందించడంలో బాబా చేసిన కృషి ఎంతో అపారమైందని పేర్కొన్నారు.గ్రామస్తులు, సేవా దళ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విహార యాత్రలో విషాదం : 10వ తరగతి విద్యార్థి మృతి





**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** విహారయాత్రకు వెళ్లి యువకుడు మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదాన్ని మిగిల్చాడు.స్థానికులు తెలిపిన వివరాల్లోకి వెళితే తెలంగాణ రాష్ట్రం అశ్వరావుపేట గ్రామంలోని దొంతుకుంటకు చెందిన గుమ్మళ్ళ యశ్వంత్ (16) పదవ తరగతి విద్యార్థి విహారయాత్ర కెళ్ళి ప్రమాదవసత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. తెలంగాణ రాష్ట్రం అశ్వరావుపేట నుండి ఆంధ్ర రాష్ట్రంలోని బోత్తప్పగూడెం గ్రామం శివారులో ఉన్న సంఘం వాగుకు తోటి యువకులతో కలిసి విహారయాత్రకి వెళ్ళాడు. ఆటపాటల్లో అందరు నిమగ్నమై అక్కడ ప్రవహిస్తున్న వాగులో స్నానానికి దిగారు. ఈత కొట్టే సమయంలో లోతుగా ఉన్న ప్రాంతానికి వెళ్లడంతో నీటిలో మునిగిన యశ్వంత్ అక్కడికక్కడే మరణించాడు.

తోటి యువకులు యశ్వంతను ఒడ్డుకు తీసుకొచ్చి సిపిఆర్ చేసి బ్రతికించేందుకు ప్రయత్నించిన ఫలితం లేకుండా పోయింది. విహారయాత్ర కాస్త విషాదయాత్రగా మారడంతో యువకులతో పాటు ఆ గ్రామంలో విషాద చాయిలు అలుముకున్నాయి. అప్పటివరకు తమతో కలిసి ఉన్న యువకుడు మరణించడంతో తోటి విద్యార్థులు యువకులు శోకసముద్రంలో మునిగి రోదించారు.యశ్వంత్‌కు తల్లి తండ్రి విజయ్‌తో పాటు ఇద్దరు సోదరులు ఉన్నారు.

# సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– బి.ఎన్.యస్ చట్టాలపై అవగాహన సదస్సు : సీఐ.జగదీశ్వరరావు**



**ఉండి,మేజర్ న్యూస్ :** గ్రామస్తులందరూ చైతన్యవంతమై సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆకివీడు సర్కిల్ ఇన్స్పెక్టరు ఐ.జగదీశ్వర రావు కోరారు.ఆదివారం మండలంలోని చెరుకువాడ చినపేటలోని సి.బి.సి.ఎన్.సి బాప్టి స్ట్ చర్చ్ నందు బి.ఎన్.యస్ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు పట్ల జాగర్తగా వ్యయంహరించాలని కోరారు.యువతి యువకులు సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలపై జాగురుకతగా మెలగాలన్నారు. దుమపానం,మధ్యపానం,గంజాయి,గుట్కా,ఖైనీ వంటి మత్తు పదార్దాలకు యువత బానిసలవ్వకుండా తల్లితండ్రులు గమనించాలని కోరారు.ఇవ్ టీజింగ్,పోక్సో,బాల్య వివాహాలు, చట్టారీత్యా నేరమన్నారు.ప్రజలందరూ 100,112,1930 నెంబర్లను తమ సెల్ఫోన్ నందు భద్రపర్చుకోవాలన్నారు.యువతి,యువకులువిద్య,క్రీడల పట్ల మక్కువ చూపలన్నారు.జ్ఞానం (విద్య) సకల రుగ్మతలకు విరుగుడని కాబట్టి అందరూ విద్యను ప్రోత్సహించలని కోరారు.దొంగతనాలు,చిన్న చిన్న గొడవలు,మనస్పర్థలు,సరిహద్దు తగతాల పట్ల గ్రామంలోని మధ్యావర్తులు కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉండి సబ్ ఇన్స్పెక్టరు ఎండీ. నసిరుల్లా, చర్చ్పాస్టర్, రెవరెండ్,డాక్టర్, నక్కా.జార్జ్, ముల్లర్,సి.ఆర్.మేడపాటి.శామియేలు,ఈస్ట్ ఆకివీడు ఫీల్డ్ కౌన్సిల్ సెక్రటరీ కోరాటి.శామ్యూల్ నారాయుడు(నాని),జిల్లా ఎస్సీ /యస్.టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎక్స మెంబెర్ చవ్వాకుల.భరత్ కుమార్,సంఘ పెద్దలు కడలి. ఏసుబాబు, బొండాడ. శ్రీకాంత్, పులిదిండి. మార్కురాజ్, మద్దా.సుబ్బారావు, తాడి.పవన్ కుమార్, జార్జ్,స్త్రీలసమాజం సభ్యులు కోరాటి.జ్యోతి, దివ్య,మర్త,నిమ్మితి.చిట్టీ, రంప.చంటి,యాళ్ల. గ్లోరీబాయ్, చిట్టి మరియ, మేరీ, సుజాత, కుమారి, యూత్ సభ్యులు,సండే స్కూల్ విద్యార్థులు,విశ్వాసులు,పోలీస్ సిబ్బంది పాల్గున్నారు.

# జర్నలిస్టలకు సంపూర్ణ సహకారం






**– ఏపీ డబ్ల్యూజెఎఫ్ వన సమారాధనలో ఎమ్మెల్యే బడేటి చంటి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** పాత్రి కేయుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏలూరు నియోజకవర్గంలో జర్నలిస్టలకు ఇళ్ల స్థలాలు ఇతర సౌకర్యాలు సమాకూర్చ డానికి తాను ఎల్లప్పుడూ సంసిద్ధంగా వున్నానని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. అర్హులైన వారికీ ఇళ్ల స్థలాలు మంజూరు ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా పెన్షన్ తదితర సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వంతో చర్చించడానికి తాను సుముఖమే నని స్పష్టంచేశారు.ఆదివారం ఏలూరుసమీపంలో ని చొదిమెళ్ల లో ఏపీ డబ్ల్యూ జె ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన వన సమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే చంటి మీడియా అంటే తనకు ఎంతో గౌరవం అన్నారు. గత ఏడాది కూడా పాత్రికేయుల ఇళ్ల పట్టాల మంజూరు అంశం తన ద్రుష్టి కి తేగా అర్హత గల వారి జాబితా ఇవ్వాలని చూచించి నప్పటికీ నేటికీ ఇవ్వలేదని అన్నారు.ఏలూరులోనే సుమారు 400మంది జర్నలిస్ట్ లు వున్నారని వారిలో ఎవరుఏ పధకానికి అర్హులో తెలీజేస్తే తన వంతు సహాకా రాన్ని అందిస్తానని భరోసా ఇచ్చారు.తాను అవసరం అయితే మిగతా శాసన సభ్యుల మద్దతు తీసుకొని ముఖ్య మంత్రి ముందు మీ సమస్యలు పెడతానన్నారు.

– లేబర్ కోడ్లతో సమస్యలు పరిష్కారం కావు –

జర్నలిస్టలకు ప్రభుత్వం ఇచ్చే అక్రిటిడేషన్ హక్కు గా భావించాలని అసలు చిక్కు లేబర్ కోడ్ల రద్దు వల్లే ననిఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ. ఆంజనేయులు పేర్కొన్నారు. ఎప్పటి నుంచో ఉన్న వేతనచట్టాన్ని కేంద్రం రద్దు చేసిందని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల తో మాట్లాడి వాటిని పునరుద్ధరణ గావించాలని కోరారు.పలు రాష్ట్రాల్లో జర్నలిస్టలకు పెన్షన్ సదుపాయాలు వున్నాయని ఇక్కడ కూడా వాటిని అమలు చేయాలని అందులో తమ వాటా చెల్లిం చడానికి సిద్ధం అని తెలిపారు. బీమా విషయంలో అదే పాటిస్తున్నా మన్నారు. లేబర్ కోడ్ అంశంపై 2026 జనవరి 26న దేశావ్యాప్తంగా జరిగనున్న ఆందోళనలో ఫెడరేషన్ కూడా పాల్గొన నున్నదన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ ఎంఆర్ పెదబాబు, ఎమ్మెల్యే చంటిలను రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు,రాష్ట్రప్రధాన ఆంజనేయులు, కార్యదర్శి కెఎస్ శంకర్ రావు,సీనియర్ జర్నలిస్ట్ కె.బాలశౌరి తదితరులు సత్కరించారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్‌డి జబీర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి హరీష్,ఉపాధ్యక్షుడు కె. సోమ శేఖర్,ఎలక్ట్రానికి మీడియా ప్రతినిధి నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో జర్నలిస్టలు యూనియన్‌లకు అతీతంగా హాజరయ్యారు.

## విజయశ్రీ వంటిల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** భోజన ప్రియులకు మంచి నాణ్యమైన భోజనం అందిచి పేరు తెచ్చుకొని అభివృద్ధిలోకి రావాలని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు.స్థానిక జి వి మాల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన విజయ శ్రీ వంటిల్లు (భోజన హెూటల్ )ను ఆదివారం ఎమ్మెల్యే రోషన్ కుమార్ ప్రారంభించారు. రావికంపాడు సర్పంచ్,చింతల పూడి ఏఎంసీ చైర్మన్ వేముల శ్రీనివాసరావు (అడ్డరోడ్డు శ్రీను) స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం, కామవరపుకోట మండలాలకు చెందిన కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పార్థసారథి



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు మాదల శివరాం ప్రసాద్ (బుజ్జి) ద్వితీయ కుమార్తె వివాహ కార్య క్రమానికి ఆదివారం హాజరై, పవిత్ర వివాహ బంధంతో ఒకటైన నూతన దంపతులను రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో మండల టిడిపి అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, ప్రధాన కార్య దర్శి కొల్లిపర సాంబశివరావు, నెరుసు సతీష్, చిట్నేని శివరామ కృష్ణ, మదుపల్లి గోపాల్,ఎస్ ఎస్ బాబు, నల్లజాల హరిబాబు కాజా రాంబాబు, యండూరి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

### బీచ్‌లో యువకుడు గల్లంతు : గాలిస్తున్న అధికారులు



**మొగల్తూరు,మేజర్ న్యూస్:** ఏలూరులోని కొత్తపేటకు చెందిన మొనగాల మోహన సాయి గణేష్ (18) బీచ్‌లో స్నానం చేస్తూ అలలు ఉధృతకి సముద్రంలోకి కొట్టుకు పోయాడు. ఆదివారం సెలవు రోజు కావడంతో కార్తీక మాసం ముగిసినప్పటికీ పెద్ద ఎత్తున బీచ్‌కి సందర్శకులు తరలి వచ్చారు. ఇంటి సమీపంలోని ముగ్గురు మిత్రులతో కలిసి బీచ్‌కి వచ్చాడు.విజయవాడలోని ఉషారామం ఇంజనీరింగ్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం బిటెక్ చదువుతున్నాడు.తండ్రి గతంలోనే మృతి చెందారు. అంతర్వేది మేట్రిన్ ఎస్ఐ పి సోమశేఖర్ రెడ్డి, మొగల్తూరు ఎస్సై జి వాసుల ఆధ్వర్యంలో సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు.

### బాబా స్ఫూర్తితో ప్రతి ఒక్కరు దేశం కోసం పనిచేయాలి



**పాలకోడేరు,మేజర్ న్యూస్:** భగవాన్ సత్య సాయి బాబా జయంతి వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశాల మేరకు పాలకోడేరు మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎమ్‌పిడిఓ వి రెడ్డియ్య ఆధ్వర్యంలో సాయి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణమే సత్య సాయి లక్ష్యం అని మానవ సేవే మాధవ సేవా అని నమ్మిన మహానుభావుల్లో ఆయన అగ్రగణ్యులు అని అన్నారు బాబా స్ఫూర్తితో ప్రతి ఒక్కరు దేశం కోసం పనిచేయాలని గుర్తుచేశారు బాబా బోధనలు ప్రపంచ శాంతికి మార్గం అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.